# వాస్తుదుందుభి

## ప్రాచీన వాస్తు గ్రంథం




వాస్తు విద్వాన్

శ్రీ కాలనాథభట్ట వేంకటరమణ మూర్తి

శ్రీ గణేశాయ నమః

# వాస్తు దుందుభి

## (తెలుగు తాత్పర్య సహితమ్)

శ్లో॥ గణేశం వాస్తుపురుషం ప్రణమ్య చ నవగ్రహాన్ ।
వాస్తుదుందుభినామాఽయం వక్ష్యతే గ్రంథతల్లజః ॥

**తా॥ విఘ్నేశ్వరుడు, వాస్తు పురుషుడు, సూర్యాది నవగ్రహములు - వీరికి నమస్కరించి, "వాస్తుదుందుభి" అను ఈ మహత్తర గ్రంథము చెప్ప బడుచున్నది.**

## సరస్వతీ ప్రార్థన

శ్లో॥ యా వర్ణపదవా క్యార్థ స్వరూపేణ ప్రకాశతే ।
అనాదినిధనానంతా సా మాం పాతు సరస్వతీ ॥

**తా॥ అక్షరములు, పదములు, వాక్యములు, వాటి వాటి అర్థములు వాటి యొక్క స్వరూపమును పొంది ప్రకాశించు చుండునది. ఆద్యంతములు లేనిది. పరిపూర్ణ (భాషారూపముచే సర్వజగద్వ్యాప్త) మైనది అగు సరస్వతీ దేవి నన్ను కాపాడుగాక.**

## కృతజ్ఞత

శ్లో॥ క్వాంతశ్శుద్ధిధియాం చరిత్ర మమలం చర్యాఽ సతాం దుర్ధియాం
దుర్బోధోపహతాధికారపురుషై ర్నిష్కాసితుం నిశ్చితమ్ ।
ఆత్మోద్యోగపదంచిరా దనుగతం గు పం మదీయం పున
ర్యేన న్యాయ విమర్శనం బహువిధైః కృత్వా పరోక్షే మమ॥

**తా॥ అంతఃకరణ శుద్ధి గలవారి పవిత్రమైన చరిత్ర యెక్కడ? కుత్సి తాంతఃకరణగలవారి కృత్రిమ చరిత్ర ఎక్కడ? దుర్బోధలకు లోనైన అధికార వర్గముచే తొలగింపనిశ్చయింపబడిన చిరకాలానుశ్రుతమగు నాగ్రామాధి కారపదవి పరోక్ష మందు బహువిధములచే కూలంకషముగా న్యాయవిమర్శన గావించి యెవనిచే నా పదవి నాకు నిలుపు చేయబడినదో?**

శ్లో॥ ఆకెళ్లాన్వయసింధుషోడశకలా సంపూర్ణజైవాతృకః
స్వచ్ఛబ్రాహ్మణవంశ పావనమణి శ్రీసత్యనారాయణః ।
ప్రఖ్యాతాంగ్లకలాకలావనిశితప్రజ్ఞావద గ్రేసరః
ప్రాగ్గోదావరిమండలామల పురాస్థానాధిపత్యస్థితః ॥

**తా॥ జగద్వ్యాప్తిని చెందిన హూణవిద్యాకలాపమున కుశాగ్రబుద్ధి గల వారిలో అగ్రగణ్యుడు, నిష్కళంకమైన బ్రాహ్మణవంశశ్రేష్ఠుడు, తూర్పు గోదావరి జిల్లా అమలాపురం డివిజనల్ ఆఫీసరు, ఆకెళ్ళ వారి వంశమను సముద్రమున జన్మించిన షోడశకలాపరిపూర్ణ చంద్రుడు అగు ఏ సత్యనారాయణరావు గలడో?**

శ్లో॥ క్షోణీపాలక రాజకీయపురుష శ్రేణీ ప్రసిద్ధాభిదః
స్థానేమాం సపదిప్రవేశ్య మమ వ్యాచ్చాంచల్యహర్తాఽస్తియాః ॥
గ్రంథస్యాస్య మహత్తరస్య సృజనేహేతు స్తదస్యానయః
స్థాన్ను స్స్యాద్ధనధాన్యపుత్రసహితో దీర్ఘాయురారోగ్యవాన్

**తా॥ భూమిని పాలింపదగిన రాజకీయోద్యోగసంఘమున పేరుగాంచిన ఏ వ్యక్తి న్యాయము గోచరమైన వెంటనే నా పదవి యందు నన్ను ప్రవేశపెట్టి నా మనశ్చాంచల్య మును తొలగించెనో ఆ వ్యక్తియే ఈ మహత్తర గ్రంథ నిర్మాణమునకు మార్గదర్శకుడు (అనగా ఆకెళ్ళ సత్యనారాయణరావుగారిచే గావింపబడిన "శతాభియాగోపసంహారము" నాకు యథావత్ప్రక్రియానైశ్చల్య సిద్ధి నొసంగుటచే వ్యాకులపడుచున్న మన స్థైర్యము సుప్రతిష్ఠిత మైనందున ఈ గ్రంథమును వ్రాయగలిగితినని భావము). గాన ఈ మహనీయుని యొక్క వంశము ధనధాన్య సత్పుత్రపౌత్రాద్యష్టైశ్వర్య సంపన్నమైవేదోక్తశతవర్ష ప్రమాణాయుర్భాగ్యము కలిగి సంపూర్ణారోగ్యవంతమై ఆచంద్రార్కముగా వర్ధిల్లుచుండుగాక!**

శ్లో॥ విద్యా వివాదాయ ధనం మదాయ సమర్థ తాన్యస్య చ పీడనాయ ।
ఖలస్య సాధో ర్విపరీత మేతత్ జ్ఞానాయ దానాయ చ రక్షణాయ ॥

**తా॥ విద్య వివాదము కొరకును, ధనము మదము కొరకును, సమర్థత ఇతరులను పీడించుట కొరకును అగుచున్నది. ఇది దుర్మార్గుల విషయము. సన్మార్గులకిది వ్యతిరేకము అనగా విద్య జ్ఞానము కొరకును, ధనము ధర్మము కొరకును, సమర్థత అన్యరక్షణకొరకును అగుచున్నదనుట.**

## సారాంశము

శ్లో॥ వంశవృద్ధ్యై స్వసౌఖ్యాయ ముఖ్యత్వా న్మిథునస్థితేః ।
స్వవర్గో పాకసీ వసే న్న సింహద్వారచింతనా ॥

**తా॥ వంశాభివృద్ధి నిమిత్తమును, స్వసౌఖ్యము నిమిత్తమును, గృహ యజమాని దంపతుల యొక్క ఉనికి ముఖ్యమైన దగుటవలన కట్టబడిన యింటి యందు స్వవర్గ స్థానమందు గల గది యందు గృహయజమానులు నివసింపవలెను. సింహద్వార విచారణతో ఎంత మాత్రమును పనిలేదు. సింహద్వారమే దిఙ్ముఖముగా నున్నను సరే ప్రతిగృహ యజమానియు తాను నివసించు యింటి యందుగల స్వవర్గ స్థానోపగృహమందు నివసింపవలెను. ఇది సర్వమత సమ్మత సిద్ధాంతము.**

## అక్షరస్వీకార విషయము

శ్లో॥ ఉదగర్కే పంచమేబ్దే పంచమే మాసి పంచమే
దివసేపి చ బాలానా మక్షరగ్రహణం స్మృతమ్ ॥

**తా॥ ఉత్తరాయణమందుగాని, 5వ సంవత్సరములు, 5వ మాసము, 5వ రోజున గాని బాలకులకు అక్షరాభ్యాసము చెప్పబడినది. ముఖ్యకాలమైన 4 సం. 4మా, 4వ రోజు దాటిన మరుసటి దినమునకు దక్షిణాయన సంశయ మెంతమాత్రమును లేదు.**

## ఏకనక్షత్రజాత వివాహ విషయము

శ్లో॥ భిన్నపాదేప్యేకధిష్ణ్యే వరః పూర్వార్థగో యది
అపరార్ధో ధ్రువా నారీ చైకరేక్షపి శుభావహః ।
ఏకరాశౌద్వినక్షత్రే పుంతారా ప్రథమా భవేత్ ।
అతీవశోభనం ప్రోక్తం స్త్రీతారాచే దఘం స్మృతమ్ ।
రోహిణ్యార్ద్రామఘేంద్రాగ్నీ తిష్య శ్రవణపౌష్ణభమ్ ।
అహిర్బుధ్న్య స్తథాష్టౌచ నక్షత్రైక్యే శుభావహః ।
అశ్వనీచ యమస్వాతిసార్పఫాల్గున మేవ చ ।
మైత్రవారుణమూలాఖ్యం నక్షత్రైక్యేపి మధ్యమః ।
అజైకసాచ్ఛ విష్ఠా చ పునర్వ స్వథ కృత్తికా ।

మృగశీర్షం చ చిత్రా చ సవితో త్తరఫల్గునీ ।
జ్యేష్టా చ విశ్వతోయం చ నక్షత్రై క్యేతు దోషదః ।
ఏక రాశౌ పృథగ్ధిష్ణ్యే చోత్తమం పాణిపీడనమ్ ॥

**తా॥ వధూవరుల నక్షత్రము ఒకటైనపుడు వరుడు జన్మించిన పాదము వధువు జన్మించిన పాదము కంటె పైనున్నచో వివాహము పనికివచ్చును. ఒక రాసి యందు గల రెండు నక్షత్రములలో వరునిది మొదటి నక్షత్రము, వధువుది రెండవ నక్షత్రము అయినచో వివాహము పనికివచ్చును. రోహిణి ఆర్ద్ర, మఘ, విశాఖ, పుష్యమి, శ్రవణము, రేవతి, ఉత్తరాభాద్ర, ఈ యెనిమిది నక్షత్రములు వధూవరులకు ఒకటే అయినప్పటికిని వివాహము పనికి వచ్చును. అశ్వని, భరణి, స్వాతి, ఆశ్రేష, పూర్వఫల్గుణి, అనూరాధ, శతభిషం, మూల ఈ ఎనిమిది నక్షత్రములును వధూవరులకు ఒకటే అయినచో మధ్యమపక్షముచే వివాహము పనికివచ్చును. పూర్వాభాద్ర, ధనిష్ఠ, పునర్వసు, కృత్తిక, మృగశిర, చిత్త, హస్త, ఉత్తర, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ - ఈ నక్షత్రములకు ఏకత్వము పనికిరాదు. కాన వివాహము పనికిరాదు. ఏకరాశి అయినప్పటికి వధూవరులిద్దరి జన్మ నక్షత్రములు వేరైనపుడు పైన చెప్పబడిన ప్రకారము నక్షత్రముల యొక్క ముందు వెనుక వివక్షతతో పనిలేదని ఒక మతము.**

## అపవాద

శ్లో॥ రాశ్యైక్యేచే ద్భిన్న మృక్షం ద్వయో స్స్యా న్నక్షత్రైక్యే రాశియుగ్మం తథైవ ।
నాడీదోషో నో గణానాం చందోషో నక్షత్రైక్యే భిన్నపాద శ్శుభ స్స్యాత్ ॥

**తా॥ దంపతులకు ఏకరాశి యందు నక్షత్ర భేదము, కలిగియున్నను, ఏక నక్షత్రమందు రాశిభేదము కలిగియున్నను, ఏక నక్షత్రమందు పాదభేదము కలిగియున్నను, నాడీ దోషము గాని, గణదోషముగాని లేదు గాన వివాహము పనికివచ్చును.**

## కర్తరి, మౌఢ్య దోషములేని కర్మలు

శ్లో॥ వ్రతే వివాహే చ వధూప్రవేశే న కర్తరీ యజ్ఞముఖక్రియాసు ।
మౌఢ్యాత్పురారబ్ధ (శుభార్ధ) కలాపపూర్తౌ ఉద్యోగసంబంధవిధౌ న మౌఢ్యః ॥

## సంవత్సర నూతకమధ్య వివాహము

శ్లో॥ ప్రమీతపితృకశ్చాపి సపిండీకరణే కృతే ।
ఔపాసనాగ్ని సిద్ధ్యర్థం ఉద్వ హేచ్చ యధావిధి ।
ప్రమీత పితృకశ్చాపి సపిండీకరణాత్పరం ।
ఉద్వాహ్యాసర్వకర్మాణి కుర్యాదౌపాసనానలే ॥
సపిండీకరణాదూర్ధ్వం ప్రేతః సార్వణభు గ్భవేత్ ।
తతః ప్రభృతి వై ప్రేతః పితృసామాన్యమశ్నుతే ॥

**తా॥ "ప్రమీతపితరౌ యస్య దేహ స్తస్యాశుచిర్భవేత్ । సదైవ మపి పిత్ర్యం చ యా వత్పూర్ణో న వత్సరః ॥" అనగా ఎవనికి తల్లిదండ్రులు మృతినొందుదురో, వానికి సంవత్సరాంతము వరకు ఆశౌచము కలదనియు, అట్టివాడు అంతపర్యంతము దేవతాకార్యములుగాని, పితృకార్యములు శ్లో॥ తీర్థశ్రాద్ధం గయాశ్రాద్ధం శ్రాద్ధమన్యచ్చ పైతృకమ్। న కుర్వీతాబ్దమధ్యేతు మహాగురువిపత్తీషు॥ గాని చేయకూడదని చెప్పబడినవిషయము సంవత్స రాంతమున సపిండీకరణము చేయువాని విషయమునగాని, 12వ రోజున సపిండీకరణము చేసిన వారిని గురించి కాదు సపిండీకరణము కాగానే ప్రేతత్వము పోయి పితృత్వము ఏర్పడుచున్నది గాన సంవత్సరసూతకము లేదని భావము. సపిండీకరణానంతరము నిత్యౌపాసన సిద్ధికొరకు వివాహము చేసి కొనవచ్చునని గోచరమగుచున్నది. (దీని ననుసరించియే కొందరు భార్యావియోగానంతరము 13వ రోజున అమావాస్య అయినను ఔపాసన సిద్ధికై నిస్సంశయముగా వివాహము నెరవేర్చుకొనుచున్నారు. ఇది ద్రావిడులలో ప్రాయికముగా గోచరమగుచున్నది.)**

## శుభనిషిద్ధ దినములు

శ్లో॥ మందారయో ర్నాభిజితి వ్రతం నేందుజ్ఞ యోః కలామ్ ।
న సమావేశనం భౌమే నోద్వాహ స్సోమభౌమయోః ॥

**తా॥ శనివారము, మంగళవారము, అభిజిల్లగ్నము వీని యందు ఉపనయనమును, సోమ, బుధవారముల యందు అక్షర స్వీకారమును, మంగళవారము గర్భాదానములయందు అక్షర స్వీకారమును, మంగళ**

వారము గర్భాదానమును, సోమ మంగళవారములయందు వివాహమును కూడదు. 5వ సం. 5వ మా 5వ రోజు ఈ లెక్క ప్రకారము చేయబడు అక్షర స్వీకారమునకు సోమవార బుధవార దోషమున్ను, దక్షిణాయన దోషమున్ను లేదు.

## గృహ వర్జ్య విషయము

శ్లో॥ యతీనాం బ్రహ్మవేతౄణాం శిశూనాం మరణేపి చ ।
న వారతిథి నక్షత్రదోషలేశో న కించన ॥

**తా॥ యతులు, బ్రహ్మవేత్తలు, శిశువులు, మృతినొందినపుడు తిథి వార నక్షత్రముల దోషమించుకంతయు లేదు.**

శ్లో॥ తిథినక్షత్రవారాది దోషోస్తి దహనే సతి।
నైవ దోషోస్తి ఖననే శిశూనాం గాలవోऽబ్రవీత్ ॥

**తా॥ శిశువునకు దహనము జరిగినపుడు తిథివార నక్షత్ర దోషము కలదు. ఖననము (పూడ్చుట) జరిగినపుడు తిథివారనక్షత్ర దోషములేదు. ఇట్లని గాలవమహర్షి చెప్పెను.**

## మృత చక్రము

శ్లో॥ చతుర్ధావరణం కృత్వా సూర్యరాక్షన్మృత భాన్న్యసేత్ ।
విదిక్షు త్రీణి చత్వారి దిక్షు ప్రాగాదితః క్రమాత్ ॥

**తా॥ సూర్యుడున్న నక్షత్రము మొదలు మృత నక్షత్రము వరకు దిక్కు యందు 3. విదిక్కుయందు 4 చొప్పున తూర్పులగాయితు ఈశాన్యక్రమ ముగా అనులోమ ప్రసరణారంభముతో ప్రారంభించి అభిజిత్తుతో సహా 28 నక్షత్రములను చక్రాంతరములయందు విన్యసింపవలయును. అశ్వని యందు సూర్యుడుండగా స్వాతి మృతనక్షత్రమైనచో చక్రమందు విన్యసింపబడిన ప్రస్తార మేర్పడినది. కొందరు తూర్పుగాక ఈశాన్యాదిగా చూచుట కూడ కలదు.**

# పరిశిష్ట విషయములు

## కుజ దోషము

శ్లో॥ ధనే వ్యయేచ పాతాళే జామిత్రే చాష్టమే కుజః ॥
జాస్త్రీజాతకే భర్తృపీడా పురుషే స్త్రీవ్యథా తథా ॥

**తా॥ 2, 12, 4, 7, 8 స్థానములలో కుజుడున్న జాతకముల విషయమై స్త్రీలకు భర్తృపీడయు, పురుషులకు కళత్ర పీడయు కలుగునని శాస్త్ర నిర్ణయము.**

## కుజ దోషాపవాద

శ్లో॥ కన్యామిధునయోరర్ధే తులావృషభయో ర్వ్యయే ।
కీటాజయో శ్చతుర్ధే చ సప్తమే కర్కినక్రయోః ।
ధనుర్మీనద్వయో ర్మృత్యౌన దోషః కుంభసింహయోః ।
ఏవం చ జాతకవశా త్కుజదోషః ప్రకీర్తితః ॥

**తా॥ కన్యామిధున జాతకులకు ద్వితీయమందును, తులావృషభ జాతకులకు వ్యయమందును, వృశ్చిక మేష జాతకులకు చతుర్ధమందును, కర్కట మకర జాతకులకు సప్తమమందును, ధనుర్మీనజాతకులకు అష్టమమందును కుజుడున్న యెడల దోష ప్రదుడగుచున్నాడు. కుంభ సింహలగ్న జాతకులకు కుజదోషమనునది లేదు.**

శ్లో॥ భౌమస్థితో దయాధీశే కేంద్రే కోణేపి వా స్థితే ।
లగ్నే వా చరరాశౌ వా కుజదోషో న విద్యతే ॥

**కుజుడున్న రాశ్యాధిపతి కేంద్రమందుగాని, కోణమందుగాని, లగ్నమందు గాని, చర రాశి యందు గాని ఉన్నచో కుజదోష మెంతమాత్రమును లేదు.**

శ్లో॥ న దోషో–శ్వీమృగపునః పుష్యసర్పోత్తరానిలే ।
మిత్రతో యద్వయ శ్రీశ నిశాస్యాంతే భవస్యచః॥

**తా॥ అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, ఉత్తర, స్వాతి, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి ఈ**

నక్షత్రముల యందు జన్మించిన వారికి కుజ దోష మెంతమాత్రమును లేదు.

శ్లో॥ సింహేవాపి ఘటే భౌమే గురుణాపి బుధేన వా ।
చంద్రేణాపి యుతే దృష్టే కవినా నైవ దోషదః ॥

తా॥ కుజుడు సింహమందు గాని, కుంభమందు గాని ఉండియున్నను గురునితో గాని, బుధునితో గాని చంద్రునితో గాని కలసి యున్నను లేక చూడబడుచున్నను కుజదోషమనునది లేదు.

శ్లో॥ కుజదోషో యది భవే ద్దంపత్యో రుభయో రపి ।
న తదాకుజదోష స్స్యాన్నాత్రకార్యావిచారణా ॥

తా॥ దంపతులిద్దరిజాతకమందును కుజదోషమున్న యెడల కుజదోష నిషిద్ధమనుమాటయే లేదు. కాన కుజదోష విషయమై ఆలోచింపనగత్యము లేదు.

## జ్యేష్ఠాధిక దోషము

శ్లో॥ మాసేన జన్మనా వాపి జ్యేష్ఠతా యది తారయా ।
ద్వయం వినా తృతీయాదేః పంచకాంతం వినిందితమ్ ॥

తా॥ మాసము, జననము, నక్షత్రము – వీని ననుసరించి వధూవరులకు జ్యేష్ఠ దోష మేర్పడుచున్నది. అనగా వధూవరులిద్దరును జ్యేష్టులై, వారి జన్మ నక్షత్రములు జ్యేష్ఠలై వారి వివాహము జ్యేష్ఠ మాసమున జరుగుట – జ్యేష్ట పంచకము. వీనిలో యధా సంభవముగ జ్యేష్ట చతుష్టయము, జ్యేష్టత్రయము, జ్యేష్టద్వయము సమకూరును. జ్యేష్ట ద్వయము వివాహమునకు పనికివచ్చును. అటుపైన పనికిరాదు. జననమాసము లెక్క లోనికి రాదు. అనగా జన్మమాసము జ్యేష్టము, జన్మ నక్షత్రము జ్యేష్ట, జన్మతః జ్యేష్టత ఏర్పడినపుడు జన్మ మాసము లెక్కలోనికి రానందున ద్విజ్యేష్టయేగాని త్రిజ్యేష్టకాదని తెలియనగును.

శ్లో॥ ఆద్యగర్భజయోః పాణిగ్రహణం శుభకృ ద్భవేత్ ।
అన్యోన్యలగ్న రాశీశ మైత్ర్యాం న ద్వయ సంశయః ॥

తా॥ దంపతులిద్దరి యొక్కయు, జన్మ లగ్నాధిపతులకు గాని, జన్మరాశ్యాధిపతులకు గాని మైత్రి కలిగియున్నచో జ్యేష్ఠులగు వధూవరులిద్దరికిని వివాహము శుభప్రదము. జ్యేష్ట ద్వయమును శంకయే లేదు.

## పత్నీసంగమదూష్యకాలము

శ్లో॥ ఉపప్లవే వైధృతి పాతయో శ్చ విష్ట్యాం దివా పారిఘపూర్వభాగే ।
సంధ్యాసు పర్వస్విపి మాతృపిత్రో రాశౌ చ మధ్యే న సతి ముపేయాత్ ॥

**తా॥ ఉపద్రవకాలము, వైధృతి, వ్యతీపాత, పరిఘ పూర్వఖండము, విష్టికరణము, పగటి భాగము, సంధ్యాసమయము, పర్వదినములు, తల్లిదండ్రులసూతక మధ్యము - వీని యందు భార్యాసంగమము కూడదు.**

## వ్రతభంగములు కానివి

శ్లో॥ అష్టై తా న్యవ్రతఘ్నాని జలం మూలం ఫలం పయః ।
హవి ర్బ్రాహ్మణ కామ్యం చ గురో ర్వచన మౌషధమ్ ॥

**తా॥ ఉదకము, దుంపజాతి, ఫలములు, పాలు, హవిస్సు (పురోడాశము) అడ్డిపోయిన బ్రాహ్మణకర్మ నిర్వర్తనము, గుర్వనుజ్ఞ, ఔషధసేవ అను ఈ ఎనిమిదియు వ్రతభంగమును చేయవు. ఉదాహరణ : ఏకాదశ్యుపవాసనియమము కలవానికి అహితాగ్నిచే పథికృదిష్టి మున్నగు వానిని చేయించి పురోడాశభక్షణ చేయుట, బ్రాహ్మణాభావము చే అడ్డిపోయిన ప్రత్యాబ్దికాది భోక్తృత్వము, గుర్వనుజ్ఞ, ఔషధసేవ వీని వలన వ్రతభంగము కానేరదు.**

## ప్రణామ మహిమ

శ్లో॥ తత్తత్సంపదవాప్తయే ప్రధమత శ్రీభాసురై ర్భాసురైః
స్పృష్టం యాంతి పురోభివృద్ధి మనిశంధృత్వోపవీతంతథా ।
మాంగల్యం చ సమస్త వైభవయుతద్వంద్వా దతీవ ధ్రువం
తద్వత్సాధుపదస్పృశశ్చ పృధుకా (గృహిణ) స్సంప్రాప్ను వంతి శ్రియం ॥

**తా॥ వారి వారి యొక్క సంపదల వంటి సంపత్తు తమకు లభించుటకై సమస్త వైభవములతోను విలసిల్లు చున్న గృహస్థులచే స్పృశింపబడిన యజ్ఞోపవీతమును, సమస్తైశ్వర్యములతోను అలరారుచున్న దంపతులచే స్పృశింపబడిన మంగళసూత్రములను ధరించి ఉపవీత పటుడును, నూతన దంపతులును ఏవిధముగా పురోభివృద్ధిని పొందుచున్నారో ఆవిధముగానే సత్పురుషుల యొక్క పాదములను స్పృశించి (పాదాభివందనము గావించి)న బాలకులును (గృహస్థులును) సమస్తవిధైశ్వర్యములను పొందుచున్నారు. నిశ్చయము.**

## స్వప్న సముదాయ ఫలితములు

శ్లో॥ సర్వాణి శుక్లాని శుభప్రదాని కార్పాసతక్రౌదనభస్మవర్జ్యం ।
సర్వాణి కృష్ణా న్యశుభప్రదాని గోహ స్తవాజిద్విజ దేవవర్జమ్ ॥

**తా॥ స్వప్న మందు దూది, మజ్జిగ, అన్నము, బూడిద ఇవిగాక తెల్లని వస్తువు లేవి కనుపించినను శుభప్రదము, గోవు ఏనుగ, గుఱ్ఱము, బ్రాహ్మ ణుడు, దేవతలు వీరుగాక నల్లని వస్తువులేవి కనుపించినను అశుభప్రదము.**

## దుస్స్వప్న శాంతి

శ్లో॥ దుస్స్వప్నో తృత్తిరపి త ద్దుస్స్వప్న ఫలితం తథా ।
దూర్వానాం శతమూలానాంధారణేన వినశ్యతి ॥

**తా॥ గరిక చిగుళ్ళను చేత నుంచుకొని ఈ శ్లోకమును పఠించి పిమ్మట వానిని శిరస్సు యందు ధరించినచో దుస్స్వప్న ఫలము శాంతించుటయే గాక ముందెన్నడును దుస్స్వప్నములు కలుగనేరవు.**

## నూతన విధవా సందర్శనాపవాద

శ్లో॥ హఠా న్నూతన వైధవ్య స్త్రీచే ద్దృష్టా ప్రమాదతః ।
నిశి దీపం దివా సూర్యం పశ్యేన్నో చేత్స్మరే చ్ఛివమ్ ॥

**తా॥ నూతన వైధవ్యము నొందిన (తల వెంట్రుకలు లేని) స్త్రీ ప్రమాదవశముచే హఠాత్తుగా చూడబడిన యెడల రాత్రి భాగమైనచో దీపమును, పగటి భాగమైనచో సూర్యుని వెంటనే చూడవలెను. సాయంకాలమున బహిరంగ ప్రదేశమున గాని, పగటి భాగమున మబ్బు పట్టినపుడుగాని చూడబడినచో శివుని స్మరింపనగును.**

## అపశకునదోష పరిహారము

శ్లో॥ పాదౌ ప్రక్షాళ్య విశ్రమ్య గుడం ప్రాశ్య వ్రజేత్తతః ।
దుశ్శకునోద్భవదోషోయ మేవం చే ద్వినివర్తతే॥

**తా॥ ప్రయాణ సమయ మందపశకున మాయెనేని పాద ప్రక్షాళనము గావించుకొని, కొంతతడవు విశ్రమించి, బెల్లమును భక్షించిన పిదప, ప్రయాణమును సాగింపనగును. ఇట్లు చేసినచో అపశకున దోషము పరిహృదమగుచున్నది.**

## రజకానీత వస్త్ర శుద్ధి

శ్లో॥ దీక్షావస్త్రసమం సాయం రజకానీత మంబరమ్ ।
తేనైన క్రియతే నాక బలిః పరిణయే తతః ॥

**తా॥ సాయంకాలమున చాకలి తెచ్చిన వస్త్రములు దీక్షా వస్త్రములతో సమానములు. కనుకనే వివాహానంతరము చేయబడు నాకబలి చాకలి తెచ్చిన వస్త్రములతోనే సాయంకాలమున మంత్రపూర్వకముగా నెరవేర్చబడుచున్నది.**

## శ్మశ్రుగండరోమఛేద విషయము

శ్లో॥ రాజకార్యనియుక్తానాం నటానాం వేషధారిణాం ।
శ్మశ్రుగండరుహచ్ఛేదే నాస్తి కాలవిశోధనమ్ ॥

**తా॥ రాజకీయోద్యోగులు, నటులు, వేషధారులు - వీరికి మీసము, గడ్డము నందలి రోమములు ఛేధించుకొను విషయమై తిథి వార నక్షత్రములతో గాని, కాలనిర్ణయముతో గాని పనిలేదు.**

## తామ్రపాత్ర నిషిద్ధములు

శ్లో॥ తామ్రస్థం చ గుడం దుగ్ధం గోమూత్రం తక్రమేవ వా॥
నారికేళోదకం మద్య తుల్యం క్షారయుతం పయః ॥

**తా॥ బెల్లము పాలు, గో మూత్రము, మజ్జిగ, కొబ్బరి కాయలోని నీరు - ఇవి రాగిపాత్రయందుంచబడినచో మద్య తుల్యములు, ఉప్పు కలిపిన పాలు కూడ మద్యతుల్యములు.**

## ఫలప్రత్యామ్నాయములు

శ్లో॥ అవేసవారసిప్టాది శలాట్వంబుపయస్సితా ।
పృధుకాః కందమూలాని గుడం ఫలసమయం జలమ్ ॥

**తా॥ పర్వదిన వ్రతాద్యుపవాసముల యందు పోపులేని చప్పిడి పండి, రొట్టె (బజారుది కాదు) పచ్చికాయలలోని నీరు (కొబ్బరిబొండము), పాలు, పంచదార, అటుకులు (వేపించుకొని కారం జల్లుకొని తినకూడదు), శాస్త్రదూష్యముకాని దుంపలు, బెల్లము, జలము - ఇవి శాస్త్రతః ఫలతుల్యములుగా ఎంచబడినవిగాన వీనిని భుజింపవచ్చును.**

# గృహజాతక కల్పన విషయము

శ్లో॥ భక్త్వా పవాంకం ఖేటాంకై ర్దశాదీ నూహ్యా శేషతః ।
కల్పితే జాతకే ధామ్న స్తద్వర్గస్థబలం వృధా॥

**తా॥ పదాంకమును గ్రహసంఖ్యాంకము (9) చే భాగించి శేష సంఖ్యచే కల్పింపబడిన గృహజాతక దశాదుల ద్వారా పదవర్ణబలము నీరసించుచున్నది.**

శ్లో॥ ఆకాశసీమ్ని గమనం తు నవగ్రహాణాం
కాలత్రయజ్ఞమహ తామపి దుర్నిరీక్ష్యం ।
తత్ఖేటచార ఫలితాని యతంతి పక్తుం
ప్రత్యక్ష గోచరవదాంతరమానమందాః ॥

**తా॥ ఆకాశసీమ యందలి నవగ్రహ సంచారమును కనిపెట్టుట కాలత్రయ వేత్తలగు మహాత్ములకు కూడా కష్టసాధ్యమై యుండగా ఎదుట కనుపించుచున్న తావు యొక్క దూరమును (కచ్చితముగా) నిరూపింపజాలని వారు ఆయాగ్రహ సంచార సంబంధమైన ఫలితములను చెప్పుటకు సిద్ధపడుట చిత్రము, అనగా జాగ్రత్తగా జన్మకాలస్ఫుటమునుచేసి మహాపండితులచే వ్రాయబడిన జాతకఫలముచే ఋజువునకు సరిపడుటలేనప్పుడు ఆషా మాషీగా ఆకాశపంచాంగ కల్పితమైన గృహజాతక ఫలమునకు ప్రయోజనము లేదనుట.**

# చక్రసముచ్చయము

శ్లో॥ అదలః కాలహోరా చకూటః ఖచర ఏవచ ।
చంద్రకంటక ఖర్జూరౌ చంద్రగర్భస్వరస్తథా ।
శశాంకద్వాదశానస్థా పరిఘాదండరాహవః ।
శలాకార్కేందు నాడీ చ యాత్రాఫణి లలాటకాః ।
పూర్వకాలమృతాద్జ్ఞేయం తత్తచ్చక ప్రయోజనం ॥
తదన్య చక్రవృత్తాంతం పరకాలామృతాదసి ॥

**తా॥ 1. అదలస్వరూప చక్రము, 2. కాలహోరా స్వరూప చక్రము, 3. నాడీ కూటాది లక్షణ చక్రము. 4. ఖచర యోగచక్రము 5. యాత్రా చంద్రుకంటక చక్రము 6. ఖార్జురిక చక్రము 7. చంద్రగర్భసమ్మతి చక్రము 8. స్వరచక్రము 9.చంద్రద్వాదశావస్థనిరూపణ చక్రము 10. పరిఘాదండ చక్రము 11.పంథారాహుచక్రము 12. పంచశలాకచక్రము 13. సూర్యచంద్ర**

# గేహవృత్తాంతము

పురాకృత మకృతముచే మానవ జన్మకు వచ్చిన జీవుని యొక్క సుఖదుః ఖానుభవమునకు సూక్ష్మ దేహమును, సూక్ష్మ దేహమునకు స్థూలదేహమును, స్థూలదేహమునకు గేహమును ఆధారములు.

వాస్తు శబ్దమునకు గృహ నిర్మాణోచితస్థలమనియు, వాస్తోష్పతి అనగా గృహ క్షేత్రారామాదుల కధిపతి యనియు అర్థము. దేవేంద్రపర్యాయపదమైన వాస్తోష్పత్తి శబ్దముచే ఇంద్రునికి స్వర్గమెట్టిదో గృహస్థునికి గేహమట్టిది. దేహము లేనిచో జీవునికి ఇంద్రియ వ్యాపారోపలబ్ధి సమకూరనట్లే గేహము లేనిచో దేహధారియగు గృహస్థునకు ఐహికమైన త్రివర్గ సిద్ధి కలుగజాలదు. ధర్మార్థ కామమోక్షములను చతుర్విధ పురుషార్థోపలబ్ధికి అవశ్యకములైన కర్మలు స్మృతి చోదితములు.

శతాబ్దములు గడిచిన కొలది చలనము నొందుచున్న స్మృత్యుక్తధర్మా దులు కాలోచితముగా సరిదిద్దబడి ప్రకరణానుసారము లిఖితరూపముగా ఆయా ప్రాచీన సాంప్రదాయాస్థ గ్రంథముల యొక్క సరసకు తాత్కాలికులైన మతకర్తలు, గ్రంథకర్తలు మున్నగు వారిచే ఎప్పటి కప్పుడు చేర్చబడుచు వచ్చినందున స్మృతులు, గ్రంథములు పలు విధరూపములను దాల్చి నామాంతరములచే విలసిల్లు చున్నవి.

ప్రప్రథమమున వేద విభాగము గావించినది వ్యాసుడు వేదశాఖా సాంప్రదాయ ప్రవర్తకులు, కఠకౌథుమాదులు, కల్పసూత్రకారులు బోధా యన, అశ్వలాయన ఆపస్తంబాదులు, మీమాంసాసూత్రకారులు, జైమిన్యా దులు వేదార్థస్మరణ పూర్వకస్మృతి నిర్ణయకర్తలు మన్వాదులు వారందరి యొక్కయు సంఖ్య ఈ క్రింది విధముగా వివరింపబడి యున్నది.

శ్లో॥ తేషాం మన్వంగిరో వ్యాస గౌతమాత్ర్యుశనాయమాః ।
వశిష్టదక్షసంవర్త శాతాతవ పరాశరాః ॥
విష్ణ్వావ స్తంబహారీతా శంఖః కాత్యాయనో భృగుః ।
ప్రచేతా నారదో యోగీ బోధాయనపితామహౌ ॥
సుమంతుః కశ్యపో బభ్రుః పైఠీనో వ్యాఘ్ర ఏవచ।
సత్యవ్రతో భరద్వాజో గార్గ్యః కార్ష్ణాజిన స్తథా

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Vastu+Dundubhi+Revised

* * *